నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 22, మార్చి 2025 పేజీలు - 8

# గ్రామాలలో తాగునీటి పనుల మరమ్మతుకు 5 కోట్ల 10 లక్షలు విడుదల : కలెక్టర్



నల్గొండ జిల్లా బ్యూరో

వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకుగాను, తాగునీటి బోర్లు, చేతిపంపులు, పైపులైన్లు, తాగునీటి ట్యాంకుల మరమ్మతుకు గాను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 827 తాగునీటి పనులు చేపట్టేందుకు డిఎంఎఫ్‌టి నిధుల నుండి 5 కోట్ల 10 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులతో గ్రామాలలో తాగునీటి చేతిపంపులతో పాటు, బోర్లను రిపేర్ చేయించాలని, అదేవిధంగా పైపులైన్ల మరమ్మత్తు చేయించడం, సింగిల్ ఫేస్, త్రి ఫేస్ మిగతా 7లో

# 10వ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ



నల్గొండ జిల్లా బ్యూరో

శుక్రవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్లతో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రానికి కేటాయించిన విద్యార్థులు, హాజరైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.

# అంగడిపేటలో ఐటిఐ కళాశాల నిర్మాణం కోసం కలెక్టర్ స్థల పరిశీలన

చండూర్, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట వద్ద ఐటిఐ కళాశాల నిర్మాణం కోసం గుర్తించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం తనిఖీ చేశారు. 361 సర్వే నెంబర్‌లో సుమారు 2 ఎకరాల స్థలంలో ప్రతిపాదిత ఐటిఐ కళాశాలను నిర్మించే నిమిత్తం ప్రభుత్వం స్థలాన్ని గుర్తించాలని ఆదేశించిన మీదట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చండూర్ ఆర్డీవో, తహసిల్దారులు 361 సర్వే నంబర్‌లో స్థలాన్ని గుర్తించగా, ఆ స్థలాన్ని పరిశీలించి ఐటిఐ కళాశాల ఏర్పాటుకు అనువైన పరిస్థితులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆర్డీవోతో మాట్లాడుతూ ఐటిఐ కళాశాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ తదితరులు జిల్లా కలెక్టర్ తదితరులు ఉన్నారు.



# రబీ ధాన్యం సేకరణ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలి

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్




నల్గొండ జిల్లా బ్యూరో

రబీ ధాన్యం సేకరణ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు, చైర్మెన్లకు రబీ ధాన్యం సేకరణ, మద్దతు ధర పై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా రబీ ధాన్యం సేకరణ చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. అన్ని కేంద్రాలలో ధాన్యం తూర్పారబట్టే యంత్రాలు, తూకం వేసేయంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, తాగునీరు, టెంట్, ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్న విషయాన్ని తెలియజేయాలని చెప్పారు. సన్న ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయాలని, దొడ్డు ధాన్యానికి వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లో ధాన్యం అమ్మిన మొత్తం వారి బ్యాంకు ఖాతాలలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందుకు గాను ఓపిఎమ్ఎస్, ట్రక్ షీట్లను వెంటనే జనరేట్ చేసే విధంగా చూడాలని అన్నారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయా దేవి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కె.వి.కృష్ణవేణి



నల్గొండ జిల్లా బ్యూరో

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కె.వి.కృష్ణవేణి అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవన్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు కష్టపడి పని చేస్తే అన్ని రంగాలలో రాణించవచ్చని, అందుకు ప్రభుత్వం ఎన్నో విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఇంట్లో మహిళ చదువుకుంటే ఆ ఇల్లు విద్యాలయంగా పెంపొందుతుందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు మహిళ చేస్తున్న కృషి ఎనలేనిగాని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను, అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి చరిత, ఉద్యాన శాఖ అధికారి శ్వేత, ఏపీ డి నారద, జి సి డి ఓ సరిత, ప్రాజెక్టుల సిడిపిఓలు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్య క్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.

# పరీక్షలు బాగా రాయండి

## విద్యార్థులను కోరిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి, మేజర్‌న్యూస్ : పదవ తరగతి పరీక్ష లు ప్రారంభం అయిన నేపథ్యంలో శుక్రవారం భువనగిరి పట్టణంలోని గంజ్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. అన్ని గదులను కలెక్టర్ కలియ తిరిగి ఎలక్ట్రిసిటీ, తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్‌కి పలు సూచనలు ఇచ్చి సజావుగా అన్ని పరీక్షలు జరిగేలా మానటరింగ్ చేయాలన్నారు.

సూర్య

22-03-2025 శనివారం

# పేద కుటుంబానికి బియ్యం పంపిణీ

## - ఓరుగంటి ప్రభాకర్



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం లో ని నిరుపేద కుటుంబానికి చెందిన షేక్‌లాల్ బీ.లాలమ్మ పెద్ద కర్మ కార్యక్రమం నిమిత్తం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్య నారాయణ సూచన మేరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గం మాజీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ ఆర్థిక సహకారంతో 50 కేజీల బియ్యాన్ని శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుంది అని నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని, ఇటీవల పార్టీ చేపట్టిన సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం మొదటి వరుసలో నిలిచిందని పార్టీ సభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలు ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయలు బీమా సౌకర్యం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ బిజెపి నాయకులు జల్లా జనార్ధన్ రావు లాలామ్మ కుటుంబ సభ్యులు వారి పెద్ద కుమారుడు షేక్ ఉమార్ దంపతులు రెండవ కుమారుడు సలీం దంపతులు, ముస్లీం పెద్దలు షేక్ అజీజ్ మియా, షేక్ హుస్సేన్ మియా, షేక్ మదర్ సాహెబ్, షేక్ బాబా, రెహమాన్, జాన్ బీ ఇమాంబీ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు శంకుస్థాపన



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని విజయ రాఘవపురం గ్రామంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఈజిఎస్ నిధుల నుండి మంజూరు చేసిన సీసీ రోడ్డుకు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశాడు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, కాసర్ల శ్రీను, బత్తిని లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి పిచ్చయ్య, మల్సూర్, సుంకరి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, గోదేశి నాగేశ్వరరావు గ్రామ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి మొదటి పరీక్షకు ఐదుగురు డుమ్మా

చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. రెండు పరీక్ష కేంద్రాల్లో ఆరు ప్రభుత్వ పాఠశాలలు రెండు గురుకుల పాఠశాలలు ఒక ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పరీక్షలు రాశారు. జడ్పీహెచ్‌ఎస్ చిలుకూరులో 177 మందికి గాను ఒకరు గ్లోబస్ స్కూల్లో 205 మందికి గాను నలుగురు గైరాజర్ అయ్యారు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని ఎస్ఐ సురభి రాంబాబు గౌడ్ తెలిపారు.

# ఆలయ భూముల సర్వే వాయిదా...

## ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించిన గ్రామస్తులు

## అసెంబ్లీ సమావేశాలు ముగిసాక సర్వే నిర్వహిస్తామన్న తాసీల్దార్





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం కొప్పోల్‌లో శుక్రవారం ఆలయ భూములకు సర్వే నిర్వహించాల్సి ఉన్నప్పటికి అధికారులు అనూహ్యంగా వాయిదా వేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కబ్జాదారుల ఒత్తిడితోనే సర్వే వాయిదా వేశారని వెంటనే సర్వే చేపట్టాలని తాసీల్దార్ కార్యాలయం ముందు వారు ధర్నా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అసెంబ్లీ సమావేశాలు ముగిసేంత వరకు సర్వే తాత్కాలికంగా వాయిదా వేశామని ఇన్చార్జి తహసీల్దార్ షేక్ ఫరుద్దీన్ అన్నారు. సమావేశాలు ముగిసిన అనంతరం ఈ నెల 30 తర్వాత సర్వే చేపడతామని ఆయన గ్రామస్తులకు తెలిపారు. స్థానిక ఎస్సై మదు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం అధికారులు సర్వే జరిగే విధంగా చూస్తారని గ్రామస్తులు సహరించాలని అన్నారు.అనంతరం గ్రామస్తులు త్వరగా సర్వే చేసి హద్దు రాళ్ళు పాతించాలని ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అయితగొని పరమేశ్ గౌడ్, బైరీ బలరాం, లక్ష్మినారి, నీలం సైదులు, అనిల్, నరసింహ, రవి, నాగరాజు, కుమార్, నెహ్రూ, నగేశ్, శంకర్, రమేష్, జనార్ధన్, మహేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లు తొలగించి వెలుగులు నింపిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు

## గట్టుప్పల మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్ (రవి)



మునుగోడు, మేజర్‌న్యూస్ : చీకట్లు తొలగించి ఎల్ఈడి లైట్లతో వెలుగులు నింపిన ఎంఎల్ఏకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని గట్టుప్పల మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్ (రవి) అన్నారు. మునుగోడు నియోజవర్గం ఘట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వీధి లైట్లు లేక కారు చీకట్లో వృద్ధులు, మహిళలు, గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని ఇటీవల స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు.వెంటనే స్పందించిన ఎంఎల్ఏ వెల్మకన్నె గ్రామానికి 28 ఎల్ఈడి లైట్లు మంజూరు చేశారు. అట్టి ఎల్ఈడి లైట్లను శుక్రవారం ప్రారంభించి అవసరం ఉన్న పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్న గ్రామ శాఖ అధ్యక్షులు నూర్ మహ్మద్, మునుగోడు అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టేకుమట్ల నాగేష్, మాజీ ఎంపీటీసీ చాపల మారయ్య, కంపే దుర్గయ్య, చల్లమల్ల యాదగిరి రెడ్డి, భీమనపల్లి పెంటయ్య, టేకుమట్ల శ్రీరాములు, భీమనపల్లి రమేష్, వరికుప్పల పాపయ్య, భీమనపల్లి మల్లయ్య, భీమనపల్లి శంకర్, భీమనపల్లి పవన్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి తొలి రోజు పరీక్ష

## మొత్తం 2343 మందికి 2339 మంది హాజరు

## పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో శుక్రవారం జరిగిన 10వ తరగతి తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 11 సెంటర్లలో 2343 మందికి గాను 2339 మంది హాజరుకాగా నలుగురు గైర్హాజరైనట్లు తెలిపారు. సెంటర్లవారీగా తేజ స్కూల్ 153 మందికి 153 మంది హాజరు, బాలుర ఉన్నత పాఠశాల 234 మందికి 234 మంది హాజరు, శ్రీ చైతన్య శ్రీనగర్ కాలనీ 198 మంది కి 198 మంది సైదయ్య స్కూల్ 231 మందికి 230 మంది, సిటీ సెంట్రల్ 227 మందికి 227, కే టి ఎస్ 240 మందికి 240 మంది, సీసీ రెడ్డి 239 మందికి 239 మంది, ఎస్ఆర్ఎం స్కూల్ 167 మందికి 166 మంది జడ్పీ హెచ్ఎస్ గర్ల్స్ 239 మందికి 238 మంది శ్రీ వైష్ణవి స్కూల్ 240 మందికి 240 మంది హాజరైనట్లు తెలిపారు. మొత్తం మీద 99.82 శాతం విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. కోదాడ టాలెంట్ స్కూల్ పరీక్ష కేంద్రం అడ్రస్సు తప్పుగా ముద్రించబడినప్పటికీ విద్యార్థులందరికీ సరైన అవగాహన కల్పించడంతో ఆ సెంటర్లో 100% విద్యార్థులు హాజరయ్యారు. ప్రతి సెంటర్లో సెట్టింగ్స్ స్క్వాడ్లను నియమించరన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# హిందూ ముస్లిం భాయి భాయి

## పాయిలి కోటేశ్వరరావు



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల పరిధిలోని రామాపురం కట్ట కొమ్ముగూడెం గ్రామంలో రంజాన్ ఉపవాసంలో భాగంగా మన గ్రామ ముస్లిం సోదరులందరికీ మన గ్రామ మసీదులో పాయిలి కోటేశ్వరరావు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం హిందూ భాయి భాయి మనకు కుల బేధాలు లేవని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో జరుపుకోవాలని అందరం కలిసి మెలిసి ఉండాలని కులబేదాలను లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పిండ్రతి హనుమంతరావు, వేమూరి నాగేశ్వరరావు, రాయబారపు వెంకటేశ్వర్లు, వేమూరి బ్రహ్మయ్య, గన్నా టిపిరిశెట్టి వీరయ్య, షేక్ హస్నా, సుంకర సూరయ్య, మాజీ సర్పంచ్ మీసాల లింగయ్య, బడేటి వీరయ్య, వేముల వెంకటేష్, షేక్ మస్తాన్, ఫాషమియా, షేక్ జబ్బార్, షేక్ జానీ మియా, మున్నా షేక్, షరీఫ్ షకీల్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్... హామీల అమలులో ప్రభుత్వం విఫలం

## బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి



చండూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేనిఫెస్టో అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిజెపి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం చండూర్ పట్టణ కేంద్రంలోని శిలా అనసూయ గార్డెన్ లో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో ఏ ఒక్కటీ హామీని కూడా అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఘాటుగా విమర్శించారు. మహిళలకు ఒక ఆర్టీసీ బస్సు తప్ప మిగిలిన పథకాలు ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు ప్రధానంగా చేయూత పథకం, మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి, గృహలక్ష్మి, రైతు భరోసా.. మొదలగు హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు భాజపా నాయకులు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారుల నుండి ఆర్జీలను స్వీకరించి ఏప్రిల్ 3వ తేదీన తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలానికి ఒక చిన్న గ్రామపంచాయతీని యూనిట్గా తీసుకొని రైతు భరోసా వేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు జవాబుదారుతనంగా పనిచేయాలని, సూచించారు. ప్రతి దానికి ఢిల్లీ ప్రయాణంతో సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా గ్రామాలలో పర్యటిస్తే భాజపా నాయకులు ఎంపీ ఎమ్మెల్యేలైనా సరే ఎక్కడికక్కడ ప్రతిఘటించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం, అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, బొబ్బలి మనోహర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి,, బిజెపి మండల పట్టణ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్, భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, ఏనుగు వెంకటరెడ్డి, నల్ప రాజు యాదగిరి, పేర్ల గణేష్, రవీందర్ పవన్, వెంకటేశం గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధన వైపు పయనించాలి



మునగాల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడం కోసం సువెన్ ఫార్మాసిటికల్ కంపెనీ సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆద్వర్యంలో షూ, టై, బెల్టు, నోటుబుక్కు, పరీక్ష పాడ్స్ వంటి స్టడీ స్టేషనరీ పంపిణీ చేయడం అభినందనీయమని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. శుక్రవారం మునగాల మండలం పరిధిలోని నరసింహలగూడెం గ్రామంలో హైస్కూల్లో సువెన్ ఫార్మాసిటికల్ కంపెనీ సహకారంతో అక్షర ఫౌండేషన్ వారు ఇచ్చిన స్టడీ స్టేషనరీని ప్రధానోపాధ్యాయులు అనురాధ అధ్యక్షతన సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థ చదువులో రాణించడం కోసం సువేన్ కంపెనీ, అక్షర ఫౌండేషన్ విద్యార్థులకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో లక్ష్య సాధన వైపు పయనించాలని అన్నారు. చదువులు మెరుగైన ప్రతిభ కనబరచడం కోసం ఇలాంటి సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. జిల్లాలోని మారుమూల గ్రామాల విద్యార్థులను చదువులో వెన్ను తట్టి ప్రోత్సహించడం కోసం సువెన్ ఫార్మసిటికల్ కంపెనీ ఇలాంటి సేవలు చేయడం సంతోషకరమని అన్నారు. నరసింహులగూడెం హైస్కూల్ విద్యార్థులకు స్టడీ స్టేషనరీని ఇచ్చినందుకు సువెన్ కంపెనీకి, అక్షర ఫౌండేషన్ నిర్వాహకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోళ్ళమూడి రమేష్ బాబు, తూము శ్రీనివాసరావు, మిట్ట గడుపుల ప్రకాశం, ఏలె హరికృష్ణ, బొల్లేద్దు శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయ నూతన కమిటీకి నియామక పత్రాల అందచేత



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండలంలోని లింగగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారాచంద్రస్వామి దేవాలయానికి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి శుక్రవారం నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఈవో కొండారెడ్డి మాట్లాడుతూ దేవాదాయ ధర్మదాయశాఖ కమిషనర్ ఆదేశానుసారం ఆలయ చైర్మన్ యల్లంశెట్టి మంగులతో పాటు కమిటీ సభ్యుల ఎన్నిక జరిగినట్లు ఆయన తెలిపారు. దేవాలయంలో పూజలు జరిపి ఎంపికైన సభ్యులకు పత్రాలను అందచేసినట్లు తెలిపారు. ఆలయ చైర్మన్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులు సంవత్సరకాలం పాటు పదవిలో కొనసాగుతారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు దామోదరచార్యులు,మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, గ్రామ పెద్దలురాఘవయ్య,ఈదుప్గంటి వెంకటేశ్వర్లు, కాసర్ల వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

# దేవాలయాల పరిరక్షణకు కంకణబద్ధులై పనిచేస్తాం

వేములపల్లి, మేజర్‌న్యూస్ ః హిందూ దేవాలయాల పరిరక్షణ కు కంకణబద్ధులై పనిచేస్తామని చైర్మన్ గేటువాలు వెంకన్న, వైస్ చైర్మన్ జిల్లబోయిన సురేష్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని కామేపల్లి గ్రామంలో దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిధిలో ఉన్న దేవాలయాలకు నూతనంగా కమిటీవేసి అన్ని ఆలయాలకు చైర్మన్,వైస్ చైర్మన్, కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. గ్రామ దేవాలయాల చైర్మన్‌గా గేలువాలు వెంకన్న, వైస్‌చైర్మన్‌గా జిల్లబోయిన సురేష్ ఎన్నిక కాగా, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాల పరిరక్షణ, పునరుద్దరణ కార్యక్రమంలో భాగంగా మునుపెన్నడూ లేని విధంగా గ్రామంలో దేవాలయాల కమిటీ వేయడం జరిగిందని, ఈ కమిటీల ద్వారా ప్రతి దేవాలయంలో ధీప,ధూప నైవేద్యాలు పెట్టించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి దైవ కార్యక్రమాన్ని దాతల సహాయ,సహాకారాలు తీసుకుని జరిపేందుకు చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామప్రజలు,పెద్దలు,యువకులు పాల్గొన్నారు.



# బిటిఎల్ ఎంటర్‌టైన్‌మెంట్ వాట్సప్ గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో బిటిఎల్ ఎంటర్‌టైన్‌మెంట్ వాట్సాప్ గ్రూప్ ద్వారా గోపాల దాసు ఉపేందర్ ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్లో ఉన్నారని గ్రూపు వారిని సహాయం కోరగా ఆ విషయం గ్రూప్ ద్వారా చెప్పడం వలన గ్రూపులో ఉన్నటువంటి సభ్యులు20,300 ఆర్థిక సహాయం అందించారు. ఎవరికైనా ఆపద వస్తే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించాలన్న ఉద్దేశంతో బిటిఎల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్రూప్ అడ్మిన్‌గా బెక్కం వెంకటేష్ చేస్తున్నటువంటి సేవలు ఈ గ్రూప్‌లో ఉన్నటువంటి సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. గ్రూప్ అడ్మిన్‌లు బెక్కం వెంకటేష్ బూర నవీన్ అక్కినపల్లి భరత్ ములకలపల్లి వీరబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సంఘం అభివృద్ధికి రైతులు సహకరించాలి



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 ఏప్రిల్ నుంచి 2025మార్చి వరకు ఆడిట్ చేయబడిన జమ ఖర్చుల వివరాలను సి ఈఓ లక్ష్మీనారాయణ రైతులకు వివరించారు. అనంతరం చైర్మన్ అలస కాని జనార్ధన్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా 2025 -26 అంచనా బడ్జెట్ను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలకు చెందిన నాయకులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం

# ఈసీ మెంబర్‌గా గడ్డం ఆంజనేయులు

## నియామక పత్రం అందజేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు శిరందాస్ కృష్ణయ్య



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం ఈసీ మెంబర్‌గా గడ్డం ఆంజనేయులును ఎన్నిక చేసినట్లు రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం మాల్ వెంకటేశ్వర నగర్‌లో నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, చింతపల్లి పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు కర్నాటి గణేష్, మాల్ పట్టణ అధ్యక్షుడు మునగపాటి సత్యనారాయణ, శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి గుడి చైర్మన్ పున్నా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మారెపల్లి ముత్యాలు, జేల్లా జగదీష్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పున్న నరసింహ, సంఘం సభ్యులు అంకం. శేఖర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గడ్డం ఆంజనేయులు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, డివిజన్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మసూత్ర ఆలయం పునర్నిర్మాణం కోసం

# దేవాదాయ శాఖ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో దాదాపు నాలుగు శతాబ్దాల క్రితం వెలిసిన బ్రహ్మసూత్ర శ్రీశ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం, హనుమాన్ గుడి పునర్నిర్మాణం చేయాలని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ వెదిరె విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.భాస్కర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ ప్రధాన కార్యాలయం నుంచి దేవదాయ శాఖ అధికారులు వచ్చి కొంపల్లి శివాలయంను సందర్శించారన్నారు. గ్రామ ప్రజలతో మాట్లాడి గుడి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారని గుడి అభివృద్ధి కొరకు మౌళిక వసతులు కల్పనకై రెండు కోట్ల రూపాయలు, అదేవిధంగా ఆంజనేయ స్వామీ గుడికి 50 లక్షల రూపాయల అంచనాలతో గుడి పునర్నిర్మాణంకు కావాల్సిన కొలతలను తీసుకున్నారని వీలైనంత తొందరగా పునర్నిర్మాణం చేపట్టాలని కోరామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో బోయపర్తి లింగయ్య, సంకు శంకర్, బాజ మనోజ్, నాంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ డిపో మేనేజర్‌గా శ్రీనివాసరావు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ డిపో మేనేజర్‌గా బి.శ్రీనివాసరావు శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాసరావు రంగారెడ్డి డిపో నుండి బదిలీ అయ్యారు. అదేవిధంగా కోదాడ డిపో మేనేజర్‌గా పని చేసిన శ్రీ హర్ష అదిలాబాద్ డిపో ప్రమోషన్ మీద డిప్యూటీ ఆర్ యమ్ (ఓ)బదిలీ అయ్యారు.

అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన

# ముదిరాజ్ సంఘాలను ముందస్తుగా అరెస్టు ఎస్ఐ మధు




గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రం నుండి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైరు బలరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో ముట్టడికి వెళుతుండగా గుర్రంపోడు పోలీస్ స్టేషన్‌లో ముందస్తుగా అరెస్టు చేసినారు బీసీడీ నుండి బిసి ఏలోకి మార్చాలని ముదిరాజులకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగిన ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్సీ కూడా ఇవ్వలేదని అన్నారు. ముదిరాజులకు పెద్దపీట వేస్తామని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చినారు మా ముదిరాజు డిమాండ్లను నెరవేర్చాలని జై చైతన్య వేదిక జై ముదిరాజ్ జై జై ముదిరాజ్ ఈ కార్యక్రమంలో నలగొండ జిల్లా చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు నీలం సైదులు ముదిరాజ్ వెలుగు యాదయ్య ముదిరాజ్ మండల అధ్యక్షులు వాకిటిలింగయ్య ముదిరాజ్ కొత్ర వెంకటేశ్వర్లు ముదిరాజ్ భైరవుని అంజి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా నాభి శిలా బొడ్రాయి ఏడవ వార్షికోత్సవం





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో గ్రామ దేవత నాభి శిల బొడ్రాయి ఏడవ వార్షికోత్సవం శుక్రవారం కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు బారులు తీరారు. వేద పండితుల వేదమంత్రోచ్ఛారణల నడుమ పూజా కార్యక్రమాలని కనుల పండువగ జరిపారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బిందెలతో జలాభిషేకాలు జరిపి బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులు పీటలపై కూర్చొని బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి జలా భిషేకాలు జరిపి అమ్మవారికి తొలి బోనం సమర్పించి మొక్కులు చెల్లిం చారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో బొడ్రాయి వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ సభ్యులు, ముత్యాలమ్మ కమిటీ, రైతు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటుకు ప్రభుత్వం స్పందించింది

– ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః రైస్ ఇండ్రస్టీ కోసం ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం అసెంబ్లీలో చర్చించడంతో ప్రభుత్వం స్పందించిందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం రైస్ మిల్లర్స్ భవనంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విద్యుత్ అధికారులైన సీఈ, ఎస్ఈల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లానని, ఈ ప్రాంతంలో ఎక్కువ రైస్ మిల్లులు ఏర్పాటు చేయడంతో విద్యుత్ వినియోగం పెరిగిందని, విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఇండ్రస్టీయల్ కోసం ప్రత్యేక ఫీడర్, వాణిజ్య,గృహ అవసరాల నిమిత్తం మరొక ఫీడర్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. అవగాహన రాహిత్యంతో ప్రతిపక్షాలు వక్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నాయి అన్నారు. నియోజకవర్గానికి వివిధ అవసరాల నిమిత్తం నిత్యం 30 వేల మంది వస్తుంటారని దానిని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి విద్యుత్ అంతరాయం తలెత్తకుండా వేర్వేరు విద్యుత్ లైన్లు అడిగానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నియోజకవర్గంలో ఎక్కడ కూడా విద్యుత్ సమస్య తలెత్తలేదని, రైతులు, ప్రజల విద్యుత్ సమస్య ఉందని ఎక్కడ రోడ్డు మీదకు ఎక్కలేదన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ అంతరాయం తలెత్తకుండా అధికారులు కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసియాలోనే అత్యధికంగా మిర్యాలగూడలో రైస్‌మిల్లులు ఉన్నాయని, చిరువ్యాపారుల కోసం ఫ్లైఓవర్ క్రింద ఏర్పాటు చేస్తున్నామని, మార్కెట్‌కు రైస్‌మిల్లర్స్ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యాశాల యాదగిరిగుట్ట పట్టణ కార్యాల యంలో కర్రే ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వైజయంతి విచ్చేసి దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ తో భారతదేశానికి కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. భారతదేశంలో అన్ని ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల ఎన్నికల వ్యయం అనేది భారీగా తగ్గుతుంది. దాంతో పాటు స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడతాయి అన్ని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందే విధంగా తోడ్పడుతుంది. దేశ శ్రేయస్సు కోసం ఎలాంటి నిర్ణయాలు అయినా స్వేచ్ఛగా తీసుకునే అవకాశం ఉంటుంది. ప్రాంతీయ పార్టీల బ్లాక్మెయిల్ ఉండదు దీనిపైన ఎలాంటి అపోహలు ఉండరాదని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కో కన్వీనర్ పలుగుల సురేష్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు భండారపు మల్లేష్, పట్టణ కార్యదర్శిలు దొమ్మట ప్రభాకర్, నల్ల వాసుదేవరెడ్డి, సీనియర్ నాయకులు నల్ల వెంకట్ రెడ్డి, రంగా సత్యం, బెలిదే అశోక్, తాళ్ల భాస్కర్ రెడ్డి, జవహర్, ఎల్.శ్రీనివాస్, బి.రాజమణి, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బుచ్చిబాబు, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బూడిద నవీన్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుడుగు రాజ్ రెడ్డి, ఆవుల సత్యనారాయణ, ఆకుల దేవేందర్, శివ, శివరాత్రి వంశీ, శ్రీకాంత్, కర్రే శ్యామ్ ప్రవీణ్, వినోద్ సంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి లక్ష విరాళం అందజేసిన గోలి నరేందర్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలకేంద్రంలోని ఎల్‌ఆర్ రాక్ హైట్ వెంచర్‌లో నిర్మిస్తున్న మార్కండేయ, శివాయం నిర్మాణానికి తన వంతు సహాయంగా మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి లక్ష రూపాయల విరాళం శుక్రవారం ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణం, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు ఓవలదాస్ శివయ్య,ఉపాధ్యక్షులు వంగరి భద్రేశం, ప్రధాన కార్యదర్శి వంగరి మధు,కోశాధికారి వంగరి పరంకుంశం, సత్తయ్య, వీరాస్వామి, శంకర్, నిత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడును కరువు మండలంగా ప్రకటించాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం కురుమ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సత్యం కురుమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటి పోయి రైతులు వేసిన వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయని అన్నారు.చెరువులు పూర్తిగా ఎండిపోవడంతో బావులు, బోర్లు పోయకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా వెళ్ళదని రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బావుల్లో బోర్లలో నీరు అడుగంటిపోవడంతో ఇప్పటికే రైతులు ట్యాంకర్లతో వరి పంటలు కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే యంత్రాంగాన్ని పంపించి క్షేత్రస్థాయిలో వరి పంటలను పరిశీలన చేసి నష్టపోయిన రైతులకు ఆదుకొని ఎకరానికి రూ.30,000 నష్టపరహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జర్నలిస్టుల పై అక్రమ కేసులను వెంటనే తొలగించాలి

## మామిడి సోమయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కే.నరసింహను టీడబ్ల్యూజెఎఫ్ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇటీవల వెలుగులోకి వచ్చిన బైక్ రైడర్ భయ్యా సన్నీ యాదవ్ బెట్టింగ్ కేసులో, జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక సీఈవో నాంపల్లి వెంకట సాయి పై అక్రమంగా కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎలాంటి విచారణ లేకుండా అనుమానంతో దోషిగా నిర్ధారించి, అక్రమ కేసులు నమోదు చేయడం అంత మంచిది కాదని హెచ్చరించారు. మా జర్నలిస్టులు నైతికంగా ఎలాంటి తప్పులు చేయరని గుర్తు చేశారు. ఒకవేళ మా జర్నలిస్టులు తప్పులు చేసినట్లు రుజువు అయితే చట్టపరంగా ఎలాంటి శిక్షకైనా అర్హులుగా ఉంటామని తమ నిజాయితీని తెలియజేశారు.

# ఆస్తిపన్ను పై ఫేక్ కాల్స్

## - కమిషనర్ రాజలింగం

భువనగిరి, మేజర్‌న్యూస్ : పట్టణ ప్రజలకు ఆస్తి పన్ను వసూళ్ల విషయమై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఫేక్ కాల్స్ చేసి తమ ఇంటి పన్ను య్నొక్క బకాయిలపై ప్రత్యేక డిస్కౌంట్ ఇచ్చి, తక్కువ చేసి చెల్లింపు చేసుకుంటామని, వారి యొక్క వ్యక్తిగత అకౌంట్లకు డబ్బులు పంపించమని ఫేక్ ఫోన్ కాల్స్ చేయుచున్నారని ఇట్టి విషయం కమిషనర్ దృష్టికి రావడంతో పట్టణ ప్రజలు అందరూ కూడా అటువంటి ఫేక్ కాల్స్‌కు రెస్పాండ్ అవ్వకూడదని, తప్పని సరిగా మా య్నొక్క పురపాలక సంఘ కార్యాలయం బిల్ కలెక్టర్లు లేదా సిబ్బందికి లేదా మీసేవ కేంద్రాల వద్ద లేదా ఆన్ లైన్ ద్వారా మాత్రమే ఆస్తి పన్నును చెల్లించవలెనని తెలిపారు. కావునా పట్టణ ప్రజలందరూ ఇటు విషయాన్ని గమనించగలరు.

# గ్రామాలలో కార్యదర్శులు నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

## దేవరకొండ డిఎల్పిఓ శంకర్‌నాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాలలోని కార్యదర్శులు నీటి ఎద్దడికి నివారణ చర్యలు తీసుకోవాలని దేవరకొండ డిఎల్పిఓ శంకర్ నాయక్ అన్నారు. చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇంటి పన్ను 100% పూర్తి చేయాలని, పారిశుద్ధంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు.. ఎంపీడీవో సుజాత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శేఖర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# పోషక ఆహారం పట్ల శ్రద్ధ వహించాలి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : శుక్రవారం గుర్రంపోడ్ మండలంలోని కొప్పోలు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పోషక ఆహారం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ అధికారి మనోహర్ అన్నారు. ఆశీర్వాద స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా 'పోషణ్ మేళ' కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ఆరోగ్య స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. సామాజిక వయోజన మహిళలకు, కౌమార బాలబాలికలకు అయోడిన్ యొక్క ఉపయోగాలను బలవద్ధకరమైన ఆహా రపు అలవాట్ల గురించి అవగాహన కల్పించారు.అనంతరం వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ యాదగిరి, గోపాల్‌రెడ్డి, వెంకటే శ్వర్లు, ఐజిడి సభ్యులు వెంకన్న, మనోహర్, డిసి సురేష్ అంగన్వాడీ సూపర్ వైజర్ సువర్ణ, టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భువనగిరి జిల్లా స్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలు : డాక్టర్ ప్రమీల

భువనగిరి, మేజర్‌న్యూస్ : జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని సార్పు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో వెటర్నరీ హాస్పిటల్ ఆవరణలో సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సేవాధికార సంస్థ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా దినోత్సవం ఎలా జరుపుకోవాలి అంటే మహిళలు అందరూ ఎలా బలోపేతం కావాలో, న్యాయ సేవలను ఎలా ఉపయోగించుకోవాలో చట్టాలను మహిళలు ఏ రకంగా ఉపయోగించుకోవాలని విషయాన్ని అవగాహన చేశారు.అదేవిధంగా మహిళల చట్టాల కోసం మాట్లాడుతూ గృహింస చట్టము అంటే వాళ్లు కుటుంబంలోని బాధితులు ఏ రకమైనటువంటి సహాయాన్ని న్యాయ సలహాలను అదే విధంగా పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపులు అనే ఉంటాయి కాబట్టి ఎక్కడా స్త్రీలు పనిచేసిన కూడా వారి మీద లైంగిక వేధింపులు జరిగినప్పుడు ఏ రకంగా వాళ్ళ మీద మనము రిపోర్ట్ చేయొచ్చు, అక్కడ కమిటీలు ఏర్పాటు చేసి కమిటీల ద్వారా సమస్యను మనము రిపోర్ట్ చేయడానికి అవకాశం ఉంటుందనేది చెప్పడం జరిగింది.అదేవిధంగా మహిళలు టోల్ ఫ్రీ నెంబర్లను 181 ఉపయోగించుకోవాలని, పిల్లల కోసం ఉన్నటువంటి 1098 గాని 112 గాని వినియోగించుకోవాలి అని చెప్పడం జరిగింది.తర్వాత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కౌన్సిలింగ్ అనేది చాలా ఉపయోగంలో ఉన్నటువంటిది, కాబట్టి కౌన్సిలింగ్ కచ్చితంగా అందరు వినియోగించుకోవాలి. భువనగిరి జిల్లాలో మనకి కౌన్సిలింగ్ సెంటర్లు ఉన్నాయి, సఖి సెంటర్లు ఉన్నాయి కాబట్టి కౌన్సిలింగ్ అనేది బాధితులు తీసుకోవాలని తర్వాత ఆడపిల్లల్ని , మరియు మగ పిల్లలని సమానంగా చూడాలని చెప్పడం జరిగింది అదేవిధంగా సి. డబ్ల్యూ. సి. కమిటీ మెంబర్ కూడా చిన్నప్పటి నుంచే పిల్లలు ఏ రకంగా అంటే డివియేషన్ లేకుండా సమానంగా పెంచాలి అని చెప్పడం జరిగింది దాని తర్వాత మహిళలను ఏ రకంగా చేయాలి అనే విషయాన్ని వివరించారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఏసీడీపీఓ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ సెంట్రల్ అండ్ స్టేట్ గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చేటువంటి పథకాలు అన్నిటిని కూడా అవగాహన కల్పించారు.అదేవిధంగా జిల్లా ఆరోగ్య సంస్థ నుండి డాక్టర్ వీణ, ఆశ కోఆర్డినేటర్ మాట్లాడు తూ మేము కూడా అంటే మా గ్రామ స్థాయిలో ఉన్నటువంటి ఆశా వర్కర్లు కూడా మహిళలకు జరిగేటువంటి హింసను గృహ హింసను కూడా వాళు ళ్ళ కొన్నిసార్లు అక్కడ ఉన్నటువంటి వాళ్లకు శారీరకంగా జరిగే ఎటువంటిది మానసికంగా జరిగే ఒత్తిడిని ఏ రకంగా వాళ్ళు దాన్ని అబ్జర్వ్ చేయాలా, ఏ రకంగా వాళ్ళు వేరే వాళ్ళకి రిపోర్ట్ చేయాలని విషయాన్ని కూడా వాళ్ళ దగ్గర కూడా ట్రైనింగ్ ఇవ్వడం అనేది జరిగింది. మీరు గాని మీ సంస్థలు ఉన్నటువంటి గాని గ్రామస్థాయిలో ఉన్నటువంటి కమిటీలు గాని ఆశాలతో కోఆర్డినేట్ చేసుకుంటే ఇంకా మనము సత్ఫలితాలను పొందొచ్చు అనే విషయాన్ని చెప్పడం జరిగింది. అదేవిధంగా అదేవిధంగా సి డి ఈడబ్ల్యూ నుండి సెంటర్ అడ్మిన్ మాట్లాడుతూ కౌన్సిలింగ్ సెంటర్స్ చాలా ఉన్నాయి, మా దగ్గరకు వచ్చినటువంటి ఎవరైతే పిఎస్ నుండి వచ్చేటువంటి బాధితులు ఎవరైతే ఉన్నారో వాళ్లకి అంటే ఎక్కువ శాతం గృహించకు వచ్చినటువంటి వాళ్ళని మేము కౌన్సిలిం గ్ చేయడం అనేది జరుగుతుంది. తప్పకుండా కౌన్సిలింగ్ సెంటర్ వినియోగించు కోవాలని చెప్పడం జరిగింది. తర్వాత ఐసిపిఎస్ కవిత కూడా మాట్లాడుతూ పిల్లల కోసం సంబంధించినటువంటి టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఉపయోగించుకోవచ్చు అనే విషయాన్ని చెప్పింద్రు. అదే విధంగా హర్ష మాట్లాడుతూ ఉమెన్ ఎంపవర్మెంట్ గురించి మేము గ్రామస్థాయిలో విద్య ఆరోగ్యం అనే విషయాన్ని అందరికీ అవగాహన కల్పిస్తున్నామనే విషయాన్ని చెప్పారు తర్వాత బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ విజయ మాట్లాడుతూ మహిళలను అంటే చిన్నప్పటి నుంచే ఆడపిల్లలను మగ పిల్లలు సపరేట్గా పెంచకుండా వాళ్లు మీరు సమానము అనే విషయాన్ని వాళ్లకు చెప్పాలి. చిన్నప్పటి నుంచే వాళ్ళను ఆ దిశగా వాళ్ళని



పెంచాలి. అలాంటప్పుడే మనకు ఈ స్త్రీ పురుష సమానత్వము మనము సాధించుకోవడానికి అవకాశం ఉంటుంది. గ్రామస్థాయిలో ఉన్నటువంటి యువతకి కూడా మనం చెప్పాల్సిన బాధ్యత ఉంటుంది. తర్వాత యువత కూడా ఎక్కువ మగ పిల్లలు చాలామంది డ్రగ్స్‌కి తర్వాత ఆల్కహాల్‌కి అదేవిధంగా ఫోన్, సైబరు నేరాలకు ఎక్కువగా అడిక్ట్ అవుతున్నారు. అలాంటి కూడా లేకుండా చూడాలని అలాంటి వాటి మీద ఎక్కువ అవగాహన కలిగి ఉండాలని, అదే విధంగా స్పీడ్ గా వెల్లి ఆక్సిడెంట్లు చేసినప్పుడు కూడా వాళ్లకు సరైనటువంటి శిక్షలు ఉంటాయి కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలని వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో షార్ప్ సంస్థ సిబ్బంది సరిత, కృష్ణవేణి, కవిత, శ్రీనివాస్ రావు,రాజేష్,శోభ, స్వరూప అందరు కూడా పాల్గొనడం జరిగింది. సఖి భువనగిరి లావణ్య దేవి, సఖీ జనగామ రేణుక కూడా పాల్గొని వారు కూడా ఒక సన్మాన గ్రహీతలుగా ఉండడం జరిగింది. అందరూ గ్రామస్థాయిలో ఆట పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలందరికీ కూడా ఒక మెమొంటోలను బహుకరించడం, వాళ్లను సన్మానించడం జరిగింది అని తెలిపారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా వర్కర్ల నిరసన



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో గర్భిణీ బాలింతలకు అర్ధరాత్రి ఆపద వచ్చిన అమ్మల అన్ని తానై చూసుకునే ఆశాలకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు ఆశ యూనియన్ అధ్యక్షురాలు వనం నిర్మల కోరారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని మండల వైద్యాధి కారికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశాలను మూడవ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బడ్జెట్ సమావేశంలోనే ఆశాల కు ఎన్‌హెచ్ఎం బడ్జెట్‌ను పెంచాలని కోరారు. ఈనెల 24న హైదరాబాదులో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమముకు వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మమత, పద్మ, పుష్పమ్మ, కవిత, ధనలక్ష్మి, సైదమ్మ, గంగ, జ్యోతి, మమత, నాగమణి, కమలమ్మ, వసుమతి, వరలక్ష్మి, ధన లక్ష్మి, అలివేలు, లింగమ్మ, ఇందిరమ్మ, కమల, వసంత, సుజాత, రాణి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా వర్కర్లు మండల కేంద్రంలో ఉన్న



ప్రాథమిక హెల్త్ సెంటర్ ముందు శుక్రవారం నిరసన తెలిపారు. ప్లకార్డులు పట్టుకుని వారు నినాదాలు చేశారు. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరి గిన నేపథ్యంలో తమకు ఇచ్చే చాలీచాలని జీతంతో కుటుంబాలు గడవడం కష్టం సాధ్యమైందని వారు అన్నారు. కనీసం వేతనం 18000 ఇవ్వాలని వారు ప్రభుత్వా న్ని కోరారు. సీనియార్టీ ప్రకారం ఆశాలకు ఏఎన్ఎం గా ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భావఖానాలో ఆశలకు విశ్రాంతి గదులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ శాలినికి వారు లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ, పల్లె కౌసల్య ,వసంత, బాల మణి, సునీత, తదితర ఆశ వర్కర్లు ఉన్నారు.

# రాజీవ్‌యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవాలి



చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథ కం ప్రార ంభించడం హర్షణీయమని ఐఎన్‌టి యూసి పట్టణ అధ్యక్షులు ముత్యాల గణేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందు కు మార్గం ఏర్పడు తుంద న్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది స్వయం ఉపాధి పొందేందుకు రూ. 6వేల కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి 4లక్షల వరకు రుణం మంజూరు చేసి 60 నుండి 80 శాతం రాయితీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# అన్యాక్రాంతమైన ఇండోర్ స్టేడియం స్థలాన్ని కాపాడాలి




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం ఇండోర్ స్టేడియానికి కేటాయించిన స్థలాన్ని అన్యాక్రాంమవుతుందని దానిని కాపాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని 13వ వార్డులో నెలకొన్న సమస్యలను ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతమవుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇండోర్ స్టేడియం నిర్మించడానికి ఎందకు కాలయాపన జరుగుతుందని ప్రశ్నించారు. స్టేడియానికి కేటాయించిన స్థలం కబ్జాకు గురవుతుందని వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని డిమాం డ్ చేశారు. నిర్మాణ దశలో ఉన్న ఇండోర్ స్టేడియంలో అసాంఘీక కార్యక్రమాలకు నిలయంగా మారిందని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సౌక ర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నూతన భవనం మంజూరైన నేటికి పనులు మొదులపెట్టకపోవడం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా సభ్యులు ఎం.డి పాషా, బొడ్డు అంజిరెడ్డి, తూర్పునూరు మల్లేశం, బత్తుల రమేష్,మల్లేశం, నరసింహా, భావనలపల్లి స్వామి పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించాలి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పదవ తరతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని బిఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ ఆకాంక్షించారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనందున విద్యార్థులకు ఆయన గులాబీ పువ్వులు అందించి శుభాకాంక్షలు తెలియజేసి ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది. ఉన్నత చదువు లకు తొలిమెట్టు పదవతర గతి నాంది అన్నారు. కార్యక్రమంలో జిలకర్ర రామస్వా మి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగండ్ల నగేష్, తక్కెళ్ల నాగార్జున పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల వ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభ మైనట్లు ఎంఈవో చత్రునాయక్ ఎంఈవో చత్రునాయక్ తెలిపారు. మొత్తం 8 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 235 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. మండల వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలలో ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్‌లు, ఇద్దరు చీఫ్ సూపరింటెంట్‌లు, ఇదర్దు డిపార్టుమెంట్ అధికారులు, 13 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అధికారి, తహసీల్దార్,డిటి, ఎస్ఐ,ఎంపిడివో పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందేలా చర్యలు తీసుకోవాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః రైతుకూలీ కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథ కం అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండలంలోని జానలదిన్నె గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీ కింద పనిచేస్తున్న కూలీలను కలసి ఆయన మాట్లాడారు. ఆరుగ్యారెంటీ పథకాల్లో భాగంగా రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేలు చొప్పున ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, పథకాన్ని ప్రారంభించి నెలలు గడుస్తున్నప్పటికి ఖాతాల్లో డబ్బులు జమకాకపోవడంతో రైతు కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వ్యసాయ కూలీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిలకర్ర రామస్వామి, రమావత్ అశోక్, లంకెపల్లి నాగార్జున పాల్గొన్నారు.

# మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః ఈ నెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్లో జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కోరుతూ తిరుమలగిరి చౌరస్తాలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కో కన్వీనర్ గంట యాకుబ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 28 సంవత్సరాలుగా పోరాడుతున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు కావాలంటే దేశంలోనే సగం పైగా రాష్ట్రాల్లో శాసనసభలల్లో ఆమోదం పొందితినే పార్లమెంట్‌లో బిల్లు పాసవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట సందీప్, ఉపాధ్యక్షులు పెరుమాళ్ల జానీ, మల్లయ్య, చిన్ని, ప్రభుదాస్, పుష్ప, రేణుక, దయామని తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన సబ్‌కలెక్టర్

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారా యణ అమిత్ శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ హరిప్రసాద్, ఎంఈవో ఉన్నారు.

# యువకుడికి తీవ్ర గాయాలు





మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని మాదారం గ్రామం చెంది న సంజయ్ శుక్రవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో కోదాడ వెళ్లి ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో ముకుందాపురం గ్రామంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న వెహికల్‌ని తప్పించబోయి డివైడర్‌కి తగిలి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ నిబదల ప్రకారం వాహనదారులు రోడ్డు రవాణా ప్రమాద సూచికలను వాహనాలు నడిపే వాహనదారులు కచ్చితంగా నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు పాటించాలని, ట్రాఫిక్ ఇస్పెక్టర్ ఎలగొండ కృష్ణ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ రాజు, సలీం నితిన్ నరేష్ శ్రీధర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐటియు నాయకుల ముందస్తు అరెస్ట్



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రజల సమస్యలన్నీ పరిష్కారం చేస్తాము అని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా నాయకులను అక్రమ అరెస్టులు ఎందుకు చేస్తున్నారు అని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. సీఐటీయు ఆధ్వర్యంలో అసంఘటితరంగా కార్మికుల సమస్యలు హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాల్లో పాల్గొనడానికి వెళుతున్న, వెళ్లడానికి సిద్ధమవుతున్న కార్మికులను సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు లను అక్రమ అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ గత ప్రభుత్వము కార్మికుల ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, కార్మిక చట్టాలు అమలు చేస్తామని కార్మికుల సంక్షేమం కోసమే పాలన ఉంటుందని కనీస వేతనాలు చెల్లిస్తామని అనేక వాగ్దానం చేసి అధికారంలోకి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిపోతున్న ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయాలని కార్మికులకు ఇచ్చిన హామీలు చేయాలని కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్నాలోకి ధర్నాలో పాల్గొనడానికి వెళున్న హమాలి కార్మికులను నాయకులు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని, ప్రజాపాలనంటే అక్రమ అరెస్టులు కేసులు పెట్టడమా పెట్టడమా అని వారు ప్రశ్నించారు వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసి అసంఘటిత కార్మికులకు కార్మికులకు సంక్షేమం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఐలయ్య, నరసింహ, సిద్దయ్య,బాల మల్లయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్యను మండల




నాయకులు సల్వోజి రామలింగ చారిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై వారిని విడుదల చేశారు. పలువురు మాట్లాడుతూ భవన నిర్మాణ, ప్రైవేటు వాహనాలు నడిపే కార్మికులు ప్రభుత్వ కార్యాలయంలో పని చేసే హమాలీ కార్మికులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లో పనిచేసే కార్మికుల కోసం ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూషరాజు లక్ష్మణ్, జానయ్య, యాచారం మల్లేష్ ఉన్నారు.

**మునగాల :** సిఐటియు ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద జరుగు మహా ధర్నాకు. భవన నిర్మాణం, హమాలి, ట్రాన్స్‌పోర్టు, బీడీ వంటి అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, వేల్ఫార్ బోర్డు సంక్షేమ పథకాలు అమలు చేయాలని. చేపట్టిన ధర్నాకు పోలీసులు ముందస్తు అరెస్టు చేయటం సరియైనది కాదని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం శుక్రవారం మునగాల మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్‌లో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ




అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, వెల్ఫ ర్ బోర్డులో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం హామీ ప్రకారం ప్రతి ఆటో డ్రైవర్లకు సంవత్సరమునకు 12000 రూపాయలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, అడ్డాలకు స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో షేక్ దస్తగిరి, నాయకులు షేక్ సైదా, షేక్ జాన్ బాషా, బచ్చలకూర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** రోడ్డు ట్రాన్స్‌ఫోర్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న కార్మికులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో రోడ్డు ట్రాన్స్‌ఫోర్ట్ కార్మికుల ధర్నాకు తిరుమలగిరి నుండి వెళ్తున్న కార్మికులను పోలీస్ స్టేషన్‌లో ముందస్తు అరెస్టు చేయడం శోచనీయమన్నారు. ప్రభుత్వానికి కార్మికుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే కార్మికులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రమాద జీవో కార్మికులకు వర్తించే విధంగా చూడాలని అసంఘటిత రంగ కార్మికులందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ధర్నా కాదు అసెంబ్లీ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు పానుగంటి శ్రీను, సిఐటియు నాయకులు దాసరి ప్రకాష్, నిర్మల యాకయ్య, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగునీటి పనుల మరమ్మతుకు 5 కోట్ల 10 లక్షలు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

మోటార్ల మరమ్మత్తు, ఓహెచ్ఎస్ ఆర్‌లను మరమ్మతు చేయించాలని ఆమె ఆదేశించారు. ఈ పనులన్నింటిని సంబంధిత ఎంపీడీవోలు పర్యవేక్షించాలని, పనులు చేపట్టే ముందు పూర్తి అంచనాలు తయారుచేసి ముందస్తు అనుమతి తీసుకొని పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పనులు పూర్తయిన తర్వాత ఫోటోలతో సహా బిల్లులు సమర్పించాలని, గతంలో చేపట్టిన పనులు తిరిగి చేపట్టకూడదని, వేరే పథకాలలో చేపట్టిన పనులు డిఎంఎఫ్‌టి నిధుల కింద చేపట్టకూడదని ఆమె స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకూడదన్న ఉద్దేశంతో జిల్లా ఇన్చార్జి మంత్రి అనుమతితో డిఎంఎఫ్టి ద్వారా నిధులు విడుదల చేయడం జరిగిందని, అందువలన ఎక్కడ తాగునీటికి సమస్య రాకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు.

# ప్రారంభమైన పది పరీక్షలు





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విజయ మేరీ పాఠశాలలలో శుక్రవారం 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 179, విజయ మేరీ పాఠశాలలో 181 మంది విద్యార్థులు మొత్తంగా 360 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 177, విజయ మేరి పాఠశాలలో 180 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 3 విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి రాములు నాయక్ తెలిపారు.పరీక్షా కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగే విధంగా స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

# పంజాల రాములు మృతి పట్ల సంతాపం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన పంజాల రాములు మృతి పట్ల కాంగ్రెస్ నాయకులతో పాటు, వివిధ పార్టీల సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాములు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుజ్జం లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ మెంబర్ పోలినేని బయ్యని రాజు, సజ్జనం మనోహర్ బండారు వెంకట్ రెడ్డి నివాళులు అర్పించారు.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను వ్యవసాయానికి

# అనుసంధానిస్తాం

- సాగును లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అనుసంధానించి సాగును మరింత లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో జర్మనీ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఫెడరల్ మినిస్ట్రీ ఏషియా హెడ్ రెబెకా రిడ్డర్ ఆధ్వర్యంలో జర్మనీ ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ తో అన్ని రంగాల పరిశ్రమలను అనుసంధానించేందుకు ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. రాష్ట్రంలో సుమారు 55 శాతం నుంచి 60 శాతం మంది ప్రజలు వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమల పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సాగులో రైతన్నలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు టెక్నాలజీ పరిష్కారం చూపించగలదన్నారు. ఆ దిశగా రైతన్నలకు మేలు జరిగేలా మరిన్ని నూతన ఆవిష్కరణలు రావాల్సిన అవసరం ఉందన్నారు.విదేశాల్లో మాదిరిగానే మన దగ్గర కూడా మానవ ప్రమేయం లేకుండా అగ్రి రోబోలే వ్యవసాయం చేసే రోజులు త్వరలో వస్తాయన్నారు. వీటి తయారీకి ఇప్పటికే పరిశోధనలు మొదలయ్యాయని వివరించారు. సాగు వ్యయం తగ్గేలా, రైతన్నలకు మేలు చేసే కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. వ్యవసాయ రంగంలో టెక్నాలజీ వినియోగంపై జర్మనీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో బృఎంద సభ్యులు డా.సెబాస్టిన్ బోస్, మార్టిన్, స్వెన్, డా.రఘు చాలిగంటి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. జానయ్య, రీసెర్చ్ డైరెక్టర్ డా.బలరాం, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా.రాములు, డిజిటల్ అగ్రికల్చర్ డైరెక్టర్ డా.బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ రోడ్లకు టోల్ విధించే ఆలోచన లేదు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తెలిపారు. ఈమేరకు శాసనసభలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్ను స్వీకరిస్తున్నట్లు హరీశ్రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్అండ్బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని చెప్పారు.

# ఈ నెల 31 లోపు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలి

## - మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడటౌన్,మేజర్ న్యూస్: ఈ నెల 31 లోగా ఆస్తి పన్ను కట్టి పట్టణాభివృద్ధికి సహకరించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమితశ్ అన్నారు.శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధి చెందాలంటే పట్టణ ప్రజలందరూ ఆస్తి, నీటి పన్ను బకాయిలను ఈ నెల 31లోపు చెల్లించాలని కోరారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద పట్టణాభివృద్ధి జరగాలంటే ఆస్తి పన్ను గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 10 అధికంగా వస్తూలు చేస్తేనే 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తాయని లేనియెడల ఆర్థిక సంఘం నిధులు బ్లాక్ అయ్యే అవకాశం ఉందన్నారు. గత సంవత్సరం మిర్యాలగూడలో 9 కోట్ల రూపాయలు ట్యాక్స్ వసూలు చేయగా ఇప్పటి వరకు 7 కోట్ల రూపాయలు వరకే వసూలు చేసిన ట్లు తెలిపారు. ఇంకా మూడుకోట్ల రూపాయలు వసూలు చేయాలని, రోజుకు 30 లక్షల చొప్పున వసూలు చేసినట్లయితే 15వ ఆర్థిక సంఘం నిధులు చేరుకోనే అవకాశం ఉందని అన్నారు. పట్టణాభివృద్ధికి సహకరిస్తేనే అన్ని రకాల సదుపాయాలు కల్పించవచ్చన్నారు. పట్టణంలో షాపులు, థియేటర్లు, హోటల్స్, కమర్షియల్ బిల్డింగుల యజమానులు ఇప్పటి వరకు వంద మందికి పైగా 3 లక్షల నుండి 7 లక్షల వరకు ట్యాక్స్ బకాయిలు కట్టడం లేదని వారికి రెడ్ నోటీస్ జారీ చేశామని, అయినప్పటికి ప్రాపర్టీ ట్యాక్స్ లక్షల్లో ఉన్నాయని వారిపై మున్సిపల్,పోలీస్,రెవిన్యూ సిబ్బందితో కలసి కట్టడి చేయడం జరుగుతుందన్నారు. అమౌంట్ కట్టని షాపులను సీజ్ చేస్తూ వారికి వాటర్, ఎలక్ట్రిసిటి, శానిటేషన్ వంటి మున్సిపాలిటి సదుపాయాలు కల్పించడం జరగదని వారిపై



కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. రెడ్‌నోటీస్ జారీ చేసిన వారు ఇప్పటికైనా తమ ప్రాపర్టీ ట్యాక్స్ ఆన్‌లైన్ ద్వారా, కానీ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి కట్టవచ్చని, ప్రాపర్టీ ట్యాక్స్‌లో ఎలాంటి మినహాయింపు ఉండదని, ట్యాక్స్‌ను ఈ నెల 31లోపు కట్టినట్లయితే 15వ ఆర్ధిక సంఘం నిధులు వస్తాయన్నారు. సమావేశంలో వారి వెంట తహసీల్దార్ హరిబాబు ఉన్నారు.

# స్వర్ణగిరిలో తిరువీధి ఉత్సవ సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకు వచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మనిమయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమం త్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణ లో భాగంగా సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరిం చారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# కొనసాగుతున్న శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

## కన్నుల పండుగగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో కొండ పైన ఉన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు 6 రోజులుగా నిర్వహిస్తున్నారు. శుక్రవారము మండపారాధన, వేద విన్నపము, చక్ర తీర్థము, తీర్థ ప్రసాద గోష్టి, రుద్ర హెూమము నిర్వహించారు. సాయంత్రము తులాభారం నిర్వహించారు. వెంకటేశ్వర స్వామికి, లక్ష్మీనరసింహస్వామికి, వేణుగోపాల స్వామికి భక్తులు తులాభారం చేశారు. వెంకటేశ్వర స్వామి ప్రాంగణంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల్ స్వామి తిరు కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. తర్వాత తీర్థ ప్రసాద వితరణ, అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, వేణుగోపాల్ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంగిరేకుల లక్ష్మమ్మ గోపాల్, ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు, వ్యాపారస్తులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పురోహితులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# 10వ తరగతి పరీక్ష సెంటర్‌ను పరిశీలించిన తహసిల్దార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని మోడల్ స్కూల్లో శుక్రవారం చింతపల్లి తహిసిల్దార్ రమాకాంత్ శర్మ ఎగ్జామ్స్ సెంటర్‌ను పరిశీలించారు. చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య, ప్రశాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీబీనగర్ తహసీల్దార్ శ్రీధర్ సస్పెండ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ : బీబీనగర్ మండల తహసీల్దార్ శ్రీధర్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పడమటిసోమారం గ్రామంలో ఫీల్డ్‌లో ప్లాట్లు ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాసుబుక్ డేటా కరెక్షన్ ద్వారా పట్టా పాస్‌బుక్‌ను జారీ చేసిన్నందుకు తహసీల్దార్ శ్రీధర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు.రెవెన్యూ అధికారులు తప్పిదాలు చేసిన ట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మూడవ అగ్రిమెంట్ మంచిగా చేస్తాం

## గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూర్ గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ పరిశ్రమ కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ కేవీ పాటుపడుతుందని పరిశ్రమ బీఆర్ఎస్ కేవీ గౌరవ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. పెద్దకందుకూర్ ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ పరిశ్రమ బీఆర్ఎస్ కేవీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు ఆనందపడే విధంగా మూడవ అగ్రిమెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. రెండు అగ్రిమెంట్లు అద్భుతంగా చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కార్మికులు చేసిన అగ్రిమెంట్లు చేశామని వెల్లడించారు. ఈ ఏడాది కూడ కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ కేవీ యాజమాన్యాన్ని మెప్పించి, ఒప్పించి వేజ్ అగ్రిమెంట్‌తో బెనిఫిట్స్ కూడ చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఎన్నడు లేని విధంగా కార్మికులు తృప్తి పడే విధంగా చేసిన అగ్రిమెంట్లు తమ హయంలోనేనని, ఇందులో బీఆర్ఎస్ కేవీ చరిత్ర సృష్టించిదన్నారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ బరిగే నర్సింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచంద్రారెడ్డి, ఉప సెక్రటరీ పాపయ్య, ఉపాధ్యాక్షులు గట్టికొప్పుల లక్ష్మీనర్సయ్య, కోశాధికారి గవ్వల రమేష్, స్టాఫ్ ప్రతినిధి శ్రీశైలం, బీఆర్ఎస్ మండల అద్యక్షులు కర్రె వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పెద్ద కందుకూర్ మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, నాయకులు గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్, సీస రమేష్, 138మంది కార్మికులు పాల్గొన్నారు.

